క్లుప్తంగా

ఎంపీల పర్యటన

రఘునాథపాలెం: మండలంలో ఆదివారం ఎంపీలు వద్దిరాజు రవిచంద్ర, నామ నాగేశ్వర రావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆలయాల్లో పూజలు చేశారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మెంటం రామారావు, మాజీ ఉపసర్పంచ్ కొరకొప్పుల వెంకటేశ్వర్లు, నాయకులు తాతా వెంకటేశ్వర్లు, పురపాటి ప్రశాంత్, సోదగాని సంగయ్య పాల్గొన్నారు.

ఉగాదిన రైతులకు సన్మానం

ఖమ్మంమయూరిసెంటర్: ఉగాది పండుగ సందర్భంగా ఖమ్మం కమ్మ మహాజన సంఘం ఆధ్వర్యంలో రైతులను సన్మానించనున్నట్లు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు ఎర్నేని రామారావు, గొడవర్తి నాగేశ్వరరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం స్వర్ణ భారతి కల్యాణ మండపంలో ఉగాది వేడుకలు నిర్వహిస్తున్నామని, ఈ వేడుకల్లో చిరుధాన్యాలు, ఇతర పంటల సేద్యంలో నిష్ణాతులైన పది మంది రైతులను సత్కరించనున్నట్లు తెలిపారు.

కల్యాణ మండప నిర్మాణానికి శంకుస్థాపన

రఘునాథపాలెం: మండలంలోని రాంక్యాతండా గ్రామంలోని రామాలయం ఆవరణలో కల్యాణమండపం నిర్మాణానికి ఆదివారం భూమి పూజ చేశారు. గ్రామానికి చెందిన గుగులోతు గ్యాంగ్య నాయక్ జ్ఞాపకార్థం వారి కుమారులు గుగులోతు మూర్తి, కృష్ణ, మోహన్, శ్రీనివాస్‌లు మండపం నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. దేవాలయ అర్చకుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో శంకుస్థాపన చేశారు.

అక్రమ మట్టి తవ్వకాలను అడ్డుకోవాలి

కూసుమంచి: మండలంలోని గన్యాతండా కుంట నుండి కొందరు అక్రమంగా మట్టిని తరలిస్తున్నారని, అట్టి మట్టి తవ్వకాలను అడ్డుకోవాలని స్థానిక తండావాసులు అధికారులను కోరుతున్నారు. కుంట నుండి ప్రతి రోజు ట్రాక్టర్ల కొద్ది మట్టిని తరలిస్తు విక్రయిస్తున్నారని, ఇట్టి దందాపై అధికారులు స్పందించాలని తండావాసులు కోరుతున్నారు.

వ్యక్తికి గాయాలు..

కామేపల్లి : ఆటోలో ప్రయాణిస్తున్న ఓ వ్యక్తికి మరో ఆటో తగలటంతో గాయాలైన ఘటన మండలంలోని బండిపాడు గ్రామ సమీపంలో ఆదివారం చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. తిరుమలాయపాలెంకు చెందిన మధు ఆటోలో వెళ్తుండగా గ్రామ సమీపంలో మరో ఆటో పక్కను నుంచి తగలడంతో మధు కాలుకి గాయాలయ్యాయి. ఈమేరకు స్థానికులు 108 వాహనంలో మధును ఆస్పత్రికి తరలించారు.

ఉచిత వైద్యశిబిరం

ఖమ్మంవైద్యవిభాగం: జంగాల రాజేశ్వరరావు సేవ్ యువర్ లివర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. మయూరిసెంటర్‌లోని సాయిరాం గ్యాస్ట్రో లివర్ హాస్పిటల్‌లో నిర్వహించిన శిబిరంలో గ్యాస్ట్రంటాలజిస్ట్ జంగాల సునీల్‌కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో లివర్ ఫైబ్రో స్కానింగ్, హెపటైటీస్ బీ, సీ రక్త పరీక్షలు, హెపటైటీస్ బి వ్యాక్సినేషన్, మందులు, ఓపీ ఉచితంగా నిర్వహించారు. తమ ఫౌండేషన్ ద్వారా ప్రతీ నెల మొదటి, మూడో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తామని నిర్వాహకులు జంగాల శ్రీధర్ తెలిపారు.

నగరంలో సినిమాలు

తిరుమల	ది ఫ్యామిలీ స్టార్
వినోద	టిల్లు 2
సాయిరాం	గాడ్జిల్లా
	కింగ్: ది న్యూ ఎంపైర్
ఆదిత్య	ప్రాజెక్ట్ జెడ్
శ్రీనివాస	మంజుమ్మల్ బాయ్స్

- ఖమ్మం గాంధీచౌక్

ఖమ్మం రైతుబజార్, సమీకృత మార్కెట్

కూరగాయలు కేజీ ధర (రూ.ల్లో)		ఆకుకూరల కట్టలు (రూ.ల్లో)	
టమాట	24	బచ్చలికూర	5 / 20
వంకాయ	16	పాలకూర	2 / 10
బెండకాయ	14	చుక్కకూర	2 / 10
పచ్చిమిర్చి	38	తోటకూర	2 / 10
కాకర	36	గోంగూర	2 / 10
బీర	46	మెంతికూర	3 / 20
దొండ	16	కొత్తిమీర	1 / 30
పొట్లకాయ	40	పుదీన	1 / 20
చిక్కుడు	100		
గోరుచిక్కుడు	30		
క్యాబేజీ	24		
క్యాలీఫ్లవర్	25		
ఆలుగడ్డ	34		
చామగడ్డ	44		
క్యారెట్	40		
క్యాప్సికం	70		

-ఖమ్మం వ్యవసాయం

ఖాళీ జాగలతో కలవరం..

- మురుగుగా మారుతున్న స్థలాలు
- ఆవాసాలుగా మలుచుకుంటున్న విషపురుగులు
- ఇళ్లల్లోకి వస్తున్న పాములు
- భయాందోళన చెందుతున్న ప్రజలు



బ్యాంక్ కాలనీలో ఖాళీ స్థలంలో పేరుకపోయిన పిచ్చిమొక్కల వ్యర్థాలు

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని ఖాళీ స్థలాలు కలవర పెట్టిస్తున్నాయి. వినియోగంలో లేని స్థలాల్లో పిచ్చి మొక్కలు, తుప్పలు దిబ్బలుగా పెరిగి అపరిశుభ్రంగా మారుతున్నాయి. ఖాళీ స్థలాల్లో మురుగు పేరుకపోతుండడంతో కీటకాలు, విషపురుగులు ఆవాసాలుగా మలుచుకుంటున్నాయి. ఇక నీరు నిలుస్తున స్థలాల్లో పందులు చేరి ప్రజారోగ్యంపై ప్రభావం చూపుతున్నాయి. నగరంలో సమస్యగా మారిన ఖాళీ స్థలాలపై అధికారులు పట్టిపట్టనట్టు వ్యవహరిస్తున్నారన్న విమర్శలు ఉన్నాయి. నగరంలోని 60 డివిజన్లలో 7 వేలకు పైగా ఖాళీ స్థలాలు ఉన్నాయి. వీటిలో అత్యధికంగా శివారు ప్రాంతాల్లోనే ఉన్నాయి.

అధ్వానంగా ఖాళీ స్థలాలు..

ఖమ్మం నగర శివారు ప్రాంతాలతో పాటు నగర నడిబొడ్డున ఉన్న ఖాళీ స్థలాలు మురుగు, పిచ్చిమొక్కలతో అధ్వానంగా తయారయ్యాయి. అధికారులు సూచించినా ఖాళీ స్థలాల యజమానులు పట్టించుకోకపోవడంతో ఆ స్థలాల్లో పిచ్చిమొక్కలు పెరుగుతున్నాయి. ఈ స్థలాల్లో చేరుతున్న మురుగులో పందులు స్వైరవిహారం చేస్తున్నాయి. ఇక దోమలకు ఆవాసంగా మారుతున్నాయి. మరో పక్క విషపురుగులు ఆవాసాలుగా చేసుకుని పెరుగుతన్నాయి. ఖాళీ స్థలాల సమస్య రోజురోజుకు పెరుగతున్నా అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి.

ఖాళీ స్థలాల్లోనే చెత్త..

కేఎంసీ అధికారులు ఇంటింటి చెత్త సేకరణ చేపడుతున్నా నగరవాసులు తమ నివాస వ్యర్థాలతో పాటు ఇతర వ్యర్థాలను ఖాళీ స్థలాల్లోనే పోస్తున్నారు. చెత్త సేకరణ వాహనాలకు వ్యర్థాలు ఇవ్వకుండా ఖాళీ స్థలాల్లో వ్యర్థాలు పోస్తుండడంతో కుప్పలుగా మారుతున్నాయి. దీంతో నగరంలో పారిశుధ్యం లోపిస్తోంది. స్థల యజమానులు, అధికారులు పట్టించుకోకపోవడంతో ఖాళీ స్థలాలు డంపింగ్‌యార్డ్‌ల్లా మారుతున్నాయి.

ఇళ్లలోకి వస్తున్న పాములు..

నగరంలోని ఖాళీ స్థలాలు విష సర్పాలకు ఆవాసాలుగా మారుతున్నాయి. ఎండల తీవ్రత ఎక్కువగా ఉండడంతో రాత్రి వేళ భూమి పొరల్లో ఉండే వేడికి తట్టుకోలేక విషసర్పాలు బయటకు వస్తున్నాయి. ఈ స్థలాల్లో సంచరిస్తున్న పాములు పక్కనే ఉన్న నివాస గృహాల్లోకి, వ్యాపార సముదాయాల్లోకి చేరుతున్నాయి. బ్యాంక్ కాలనీలోని ఓ ఖాళీ స్థలం పక్కన ఉన్న వ్యాపార సముదాయంలోకి విష సర్పం రాత్రి వేళ చేరింది. ఉదయాన్నే దుకాణం షటర్ తీస్తున్న సమయంలో షటర్‌పై నుండి పాము ఒక్కసారిగా కింద పడింది. దుకాణదారుడు జరగడంతో కొద్దిలో ప్రమాదం తప్పింది. గతంలో ఎన్నడూ తమ ప్రాంతంలో పాములను చూడలేదని, ఖాళీ స్థలంలో పెరిగిన చెత్త, వ్యర్థాల కుప్పలతోనే పాములు ఈ ప్రాంతంలో సంచరిస్తున్నాయని పేర్కొన్నాడు.



దుకాణంలోకి వచ్చిన సర్పం (ఫైల్)

మంత్రి పొంగులేటి విస్తృత పర్యటన

నేలకొండపల్లి: మండలంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదివారం విస్తృత పర్యటన చేశారు. తొలుత మోటాపురం గ్రామం వద్ద స్థానికులతో కాసేపు ముచ్చటించారు. అక్కడ నుంచి మండల నాయకులు భారీ ర్యాలీతో ఘన స్వాగతం పలికారు. బోదులబండ, నేలకొండపల్లి, సింగారెడ్డిపాలెం, గువ్వలగూడెం గ్రామాలలో పలు కార్యక్రమాలలో పాల్గొన్నారు. పలు చోట్ల నూతన వధువరులను ఆశ్వీరదించారు. పలువురును పరామర్శించారు. గువ్వలగూడెంలో తాగునీటి సమస్య పరిష్కారానికి మంజూరు చేయించిన పైపులైన్ పనులు గురించి ఆరా తీశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని స్థానిక నాయకులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శాఖమూరి రమేష్, సీతారాములు, భద్రయ్య, కొడాలి గోవిందరావు, స్వర్ణ, లక్కం ఏడుకొండలు, వెంకన్న, బొందయ్య, మైశా శంకర్, మేకల వెంకటేశ్వర్లు, వడ్డె జగన్, కడియాల నరేష్, బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని పాల్గొన్నారు.



గువ్వలగూడెంలో సమస్యలు తెలుసుకుంటున్న మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ప్రైవేట్ ఆస్పత్రిలో డీఎంహెచ్ఓ తనిఖీ



వివరాలు తెలుసుకుంటున్న డీఎంహెచ్ఓ మాలతి

ఖమ్మంవైద్యవిభాగం: నగరంలోని మయూరి మల్టీ స్పెషాలిటీ ఆస్పత్రిని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి మాలతి, ఉప జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి.సైదులు కలసి తమ సిబ్బందితో ఆదివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అల్లోపతిక్ చట్ట నిబంధనలు పాటించకుండా ఆస్పత్రి నిర్వహిస్తున్నట్టు గుర్తించారు. ఆపరేషన్ థియేటర్‌లో నిబంధనలు విరుద్ధంగా ఉపయోగించిన వాయిల్స్, లోడెడ్ సిరంజెస్ ఉంచటం గుర్తించారు. అలాగే అన్ని స్పెషలటీస్‌కు ఒక్కటే ఆపరేషన్ థియేటర్ ఉండటం, వెయిటింగ్ రూమ్ లేకపోవటం, స్త్రీ, పురుషులకు విడిగా టాయిలెట్ సౌకర్యం లేకపోవటం, వ్యాధులు శోకకుండా ఉండేందుకు తగిన ఏర్పాట్లు చేయకపోవడం, అవుట్ పేషెంట్ రిజిస్టర్ సరిగ్గా రాయకపోవటం, ఎంటీపీ పర్మిషన్ లేకపోయినా అబార్షన్లు జరుగుతుండడం, ఈఎస్ఐ పర్మిషన్ సర్టిఫికెట్, స్పెషలిటీ సర్వీస్‌ల బోర్డు డిస్ప్లే ఉంచకపోవడం లాంటివి గుర్తించారు. ఈ సందర్భంగా ఆపరేషన్ థియేటర్‌ను సీస్ చేసి, పై విషయాలకు వివరణ ఇవ్వమని షోకాజ్ నోటీసు జారీ చేశారు. నిబంధనలు పాటించకుండా ఆస్పత్రిని నిర్వహిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో సాంబశివ రెడ్డి, ఉపేందర్, నజీర్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలు పరిష్కరించాలి



ఖమ్మంరూరల్: మాట్లాడుతున్న వినోద్‌రావు

ఖమ్మంరూరల్: గత ఎన్నికల్లో కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయకుండా తిరిగి ఓట్ల కోసం ప్రజలను మభ్య పెట్టే ప్రయత్నం చేస్తోందని, ప్రభుత్వం రైతుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఖమ్మం పార్లమెంట్ బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు అన్నారు.ం ఆదివారం మండలంలోని తీర్థాలలో పొలాల్లో పని చేస్తున్న రైతులతో మాట్లాడారు. అనంతరం సంగమేశ్వరాలయలంట ప్రత్యేక పూజలు చేశారు. నాయకులు సంతోష్, సరేందర్, నాగభూషణం, ఆనందరావు ఉన్నారు.

తిరుమలాయపాలెం: బీజేపీ ఖమ్మం పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు మండలంలోని తిరుమలాయపాలెం, పిండిప్రోలు, దమ్మాయిగూడెం, బీరోలు గ్రామాలలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, ఉపాధ్యక్షులు తెక్కెళ్లపల్లి నరేందర్ రావు, మండలాధ్యక్షుడు బొడ్డుపల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కూసుమంచి: తన ఎన్నికల ప్రచారంలో భాగంగా తాండ్ర విరోద్‌రావు ఆదివారం రాత్రి కూసుమంచిలో ఛాయ్ పే చర్చా కార్యక్రమంలో పాల్గొన్నారు. చిరు వ్యాపారులతో మాట్లాడారు. పార్టీ జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, మండల అధ్యక్షులు బజ్జూరి మల్లారెడ్డి, ఓబీసీ అధ్యక్షులు గడ్డం వెంకటేశ్వర్లు, దామళ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

పద్మశాలీ సంక్షేమ సంఘం కమిటీ ఎన్నిక



సంఘం నూతన కమిటీ

ఖమ్మం మామిళ్లగూడెం: జిల్లా అభ్యుదయ పద్మశాలీ సంక్షేమ సంఘం నూతన కమిటీని ఆదివారం ఖమ్మం ఐఎంఏ హాలులో జరిగిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా గౌరవాధ్యక్షుడిగా డాక్టర్ వెలిగేటి చంద్ర మోహన్, జిల్లా అధ్యక్షుడిగా జెల్లా లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శిగా జెల్లా వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడు అనాశి రాధాకృష్ణ, సహాయ కార్యదర్శి గోవర్ధన్, కోశాధికారిగా గజేంద్రుల నాగేశ్వరరావు, మహిళా అధ్యక్ష, కార్యదర్శులుగా ఉదారి పద్మ, జింజిరాల విజయశాంతి, యువజన సంఘం సభ్యులను ఎన్నుకున్నారు. అనంతరం 34వ డివిజన్‌కు చెందిన పేద పద్మశాలి కుటుంబం సామాల లక్ష్మి భిక్షం దంపతులకు వైద్యఖర్చుల నిమిత్తం రూ.13,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ రక్ష హాస్పిటల్ అధినేత డాక్టర్ గొంగూర వెంకటేశ్వర్లు, రుద్ర భిక్షం, రుద్ర ప్రదీప్, గజేంద్రుల నాగేశ్వరావు, ఉదారి ఫణితేజ, పిల్లలమర్రి వెంకట్, నాయకులు గుంటి నగేష్, కిరణ్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ

ఖమ్మం మామిళ్లగూడెం: దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుపుతున్న మోదీని ఓడించి, దేశాన్ని రక్షించాలని వివిధ పార్టీల నేతలు పిలుపునిచ్చారు. ఆదివారం ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టుకు నిరసనగా కలెక్టరేట్ ఎదుట నిరాహారదీక్ష నిర్వహించారు. సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు పూలమాలలు వేసి దీక్షను ప్రారంభించారు. ఎంపీ నామా నాగేశ్వరరావు ఫోన్ ద్వారా దీక్షకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికలు ప్రకటన రాగానే కేజ్రీవాల్‌ను అరెస్టుచేయడం బీజేపీ కుట్రపూరిత రాజకీయాలకు నిదర్శనమన్నారు. కేజ్రీవాల్ చరిష్మాకు భయపడి లిక్కర్ కుంభకోణం పేరుతో వెనక్కు తీసుకున్న పాలసీపై రాజకీయ కుట్రలు చేసి అక్రమంగా నిర్బంధంలో ఉంచారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు తాటి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... ఇండియా కూటమిని బలోపేతంచేసి మోదీ నిరంకుశపాలన అంతం చేయాలన్నారు. పార్టీ తెలంగాణ కోర్‌కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమలరావు మాట్లాడుతూ... ఎలక్టోరల్ బాండ్ల వ్యవహారం చూస్తే దేశానికి ప్రమాదకరమయిన సంకేతాలు కనబడుతున్నాయన్నారు. ఈశిబిరంలో తెలంగాణ జనసమితి రాష్ట్ర కార్యదర్శి గోపగాని శంకర్‌రావు, ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సుబ్బారావు, పుల్లయ్య, శ్రీనివాస్, రాంబాబు, పాపారావు, నాగేంద్రబాబు, సంగమేశ్వర ప్రసాద్, నాయకులు ఎర్రా శ్రీకాంత్, సర్దార్, మేకల శ్రీనివాసరావు, మందా వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



దీక్షలో మాట్లాడుతున్న నాయకులు

నివాళి..

కామేపల్లి: మండలంలోని జోగ్గూడెం గ్రామానికి చెందిన భట్టు సత్యసాయి మృతి చెందిన విషయం తెలుసుకున్న ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియానాయక్ సత్యసాయి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. నివాళులర్పించిన వారిలో నాయకులు అంతోటి అచ్చయ్య, మల్లెంపాటి శ్రీనివాసరావు, వడియాల కృష్ణారెడ్డి, కన్నమాల రాంబాబు, భట్టు రామ, శంకర్,అజ్మీర భగవాన్,ఏపూరి పాపారావు తదితరులు నివాళులర్పించారు. అదేవిధంగా మండలంలోని కొత్తలింగాల గ్రామానికి చెందిన పల్లం ప్రభాకర్, ముత్యాలు మృతి చెందగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి రాంరెడ్డి గోపాల్‌రెడ్డి, పలువురు నాయకులు వారి మృతదేహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఖమ్మంమయూరిసెంటర్: సింగరేణి ఎంప్లాయీస్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) నాయకులు నున్నా రాజయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా ఆయన చిత్రపటానికి సీపీఎం నాయకులు నివాళులర్పించారు. ఆదివారం రాజయ్య దశదిన కర్మ నగరంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించగా పలువురు నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రమ్, జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు, నవీన్‌రెడ్డి, దమ్మాలపాటి ప్రభాకర్, కాటేపల్లి నవీన్, పాటి రమేష్ తదితరులు ఉన్నారు.

అధ్యయనం, ఆచరణ తప్పనిసరి

ఖమ్మంమయూరిసెంటర్: కమ్యూనిస్టులు తమ జీవిత కాలాల్లో నిరంతరం అధ్యయనం చేస్తూనే ఆచరణ జోడిస్తూ ఫలితాలు సాధించడం కోసం కృషి చేయాలని టీపీటీఎఫ్ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి వి.మనోహర్ రాజు పిలుపునిచ్చారు. ఆదివారం స్థానిక రామనరసయ్య విజ్ఞాన కేంద్రంలో సీపీఐ(ఎంఎల్) మాస్‌లైన్ ఖమ్మం డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో స్టడీ సర్కిల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలు పరిష్కరించుకునే దృష్టితో శాస్త్రీయ అవగాహన పెంచుకోవడం కోసం గ్రంథాలను అధ్యయనం చేయడం మార్క్సిస్టు దృక్పథమన్నారు. విప్లవకారుల గమ్యంపై ఉండాల్సిన పట్టుదల, ఆ పట్టుదలకు పునాదిగా ఉండే రాజకీయ సైద్ధాంతిక అవగాహన పెంపొందించుకోవడం అవసరమన్నారు. కన్వీనర్ రాయల రవికుమార్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో నిర్వహణ కమిటీ సభ్యులు టి.ఝాన్సీ, కొల్లేటి నాగేశ్వరరావు, ఏ రామారావు, పుసులూరి నాగేశ్వరరావు, నాయకులు శోభ, ఆవుల మంగతాయి, కే శ్రీనివాస్, లక్ష్మణ్, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నామాల అజాద్, ప్రజా సంఘాల బాధ్యులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మనోహర్‌రాజు

సొసైటీ సేవలు విస్తృతం చేస్తాం..



సభ్యత్వం అందజేస్తున్న దృశ్యం

నేలకొండపల్లి: భక్త రామదాసు సర్వీస్ సొసైటీ సేవలు మారుమూల గ్రామాలలో విస్తృతం చేసేందుకు కృషి చేస్తానని సొసైటీ నూతన అధ్యక్షుడు పొన్నగాని శ్రీనివాస్‌రావు అన్నారు. మండల కేంద్రంలో సొసైటీ నూతన కమిటీని ఆదివారం ఎన్నుకున్నారు. అనంతరం కమిటీ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అధ్యక్షుడిగా పొన్నగాని శ్రీనివాస్‌రావు, ప్రధాన కార్యదర్శిగా తెల్లగొర్ల చిన్న లింగస్వామి, ఉపాధ్యక్షులువెంకటరమణగుప్తా, జీ.వెంకన్న, కొత్త రమేష్, సహాయ కార్యదర్శిలుగా కె.వీ.చారి, డి.లక్ష్మణ్‌రావు, వాసం లక్ష్మయ్య, కోశాధికారిగా దండా రవీంద్రబాబు, ఉప కోశాధికారిగా తిరపయ్య పది మంది గౌరవసలహాదారులు, 15 మంది కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్ఆర్ఐలకు సొసైటీ సభ్యుత్వం అందించారు. ఈ కార్యక్రమంలో రేలా నరసింహారెడ్డి, పాలడుగు పూర్ణచందర్‌ప్రసాద్, వి.భాస్కర్‌రావు, యలమద్ది లెనిన్ పాల్గొన్నారు.

13 పార్లమెంట్ స్థానాల్లో పోటీ చేస్తాం

కామేపల్లి: రాష్ట్రంలో 13 పార్లమెంట్ స్థానాల్లో భారత కమ్యూనిస్టు విప్లవకారుల సమైక్యతా కేంద్రం(మా-లె) పార్టీ అభ్యర్థులు పోటీలో ఉంటారని యూసీసీఆర్ఐ(ఎం-ఎల్) రాష్ట్ర నాయకులు పోలెబోయిన ముత్తయ్య అన్నారు. ఆదివారం మద్దులపల్లి గ్రామంలో గ్రామీణ పేదల సంఘం జిల్లా నాయకులు నూకల మల్లయ్య అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మహబూబాబాద్, ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థులుగా పడిగ యర్రయ్య, దండా లింగయ్య పోటీ చేస్తారని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ రామచంద్రయ్య, షేక్ సోందుమియా, కల్తీ లెనిన్ పాల్గొన్నారు.

శివాలయంలో స్వామి వారి కల్యాణం

ఖమ్మంగాంధీచౌక్: మాసశివరాత్రి సందర్భంగా నగరంలోని శ్రీ భ్రమరాంబ సమేత శ్రీ గుంటు మల్లేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం స్వామి వారి కల్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి చుండూరి రామ కోటేశ్వరరావు పర్యవేక్షణలో అర్చకులు దాములూరి వీరభద్రరావు, దాములూరి కృష్ణశర్మలు కల్యాణ వేడుకను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు దంపతులు, భక్తులు పాల్గొన్నారు.



కల్యాణ క్రతువు నిర్వహిస్తున్న అర్చకుడు

అన్నీ ఆటంకాలే..

ఆగిన కోటమైసమ్మ ఆలయ పునర్నిర్మాణ పనులు

- రెండేళ్లుగా బాలాలయంలోనే పూజలు
- నేటి నుంచి జాతర



పనులు ఆగిపోయిన కోటమైసమ్మ తల్లి ఆలయం

కామేపల్లి: కోరిన కోర్కెలు తీర్చే శ్రీ కోటమైసమ్మ తల్లే అష్టకష్టాలు పడుతోంది. మండలంలోని కొత్తలింగాల గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ కోటమైసమ్మ తల్లి దేవాలయ పునర్నిర్మాణ పనులు ఆలయ నిర్మాణానికి భక్తులు భారీగా విరాళాలు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నప్పటికీ దేవాలయ నిర్మాణంలో చోటు చేసుకున్న కొన్ని పరిణామాల మధ్య దాతలు కూడా ముందుకు వచ్చే పరిస్థితి లేకుండా పోతుంది. రెండేళ్లుగా తాత్కాలిక భవనంలోనే అమ్మవారికి పూజలు అందుతున్నాయి. దేవాలయం పునర్నిర్మాణం జరిగితే భక్తులతో కళకళలాడుతుందని భావించి చిన్న ఆలయాన్ని తొలగించి దేవాలయ పునర్నిర్మాణ పనులకు భూమి పూజ చేసి పనులు చేపట్టారు. అప్పటికే కొన్ని వివాదాలతో సతమతమవుతున్నప్పటికీ నూతన దేవాలయంతో సమస్యలు తొలగిపోతాయని అనుకుంటే ఇంకా మరిన్ని సమస్యలు వచ్చి పడ్డాయి. నిర్మాణ పనులు ప్రారంభం నుంచి ఆటంకాలతో మొదలనప్పటికీ దేవాలయ నిర్మాణం అసంపూర్తిగా అలాగే నిలిచిపోయింది. రెండేళ్లుగా బాల ఆలయంలో అమ్మవారు కొలువుదీరి భక్తులకు దర్శనమిస్తుంది. దీంతో భక్తుల మనోభావాలు దెబ్బతినడంతో భక్తులు రాక దేవాలయం వెలవెలబోయి హుండీ ఆదాయం కూడా తగ్గింది. త్వరితగతిన ఆలయ నిర్మాణం పూర్తి చేయాలని మండల ప్రజలే కాక అమ్మవారి భక్తులు కోరుకుంటున్నారు. రెండేళ్లుగా బాల దేవాలయంలోనే జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. కాగా సోమవారం నుంచి జాతర మహోత్సవాలు ప్రారంభం కానున్నాయి.

గత చైర్మన్, నిర్వాహణాధికారిపై ఫిర్యాదు..

దేవాలయ మాజీ చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాసరావు, గతంలో దేవాలయ నిర్వాహణాధికారిగా పని చేసిన సూర్యప్రకాశ్‌రావు ఆలయ పునర్నిర్మాణం పేరుతో వసూలు చేసిన విరాళాలను సైతం దుర్వినియోగం చేశారని ఆరోపిస్తూ దేవాదాయశాఖ ఉన్నతాధికారులకు పలువురు ఫిర్యాదు చేశారు. విచారణ చేపట్టిన అధికారులు లోపాలను గుర్తించిన చర్యలు తీసుకోకపోవడంతో సమస్య పరిష్కారం కావడం లేదంటూ రాష్ట్ర స్థాయి అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇటీవల దేవాలయ పునర్నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న లోపాలు, దాతలు అందించిన విరాళాల దుర్వినియోగంపై ప్రజావాణిలో సైతం ఫిర్యాదు చేశారు. ఇంత జరుగుతున్నా చూసి చూడనట్లు అధికారులు వ్యవహరించడంపై పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని ఆరోపిస్తున్నారు.

పనుల్లో అవకతవకలు..

ఆలయ పునర్నిర్మాణ పనుల్లో లోపాలతో పాటు దాతలు అందించిన విరాళాల్లో అవకతవకలు జరిగినవి.ఈ విషయాలపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేశాను.త్వరలోనే అధికారులు విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటారు. – వాసిరెడ్డి సంపత్‌కుమార్, కారేపల్లి

కావాలనే ఫిర్యాదులు..

దేవాలయ పునర్నిర్మాణ పనులు జరగకుండా అడ్డుకోవాలనే లక్ష్యంతోనే కొందరూ పని కట్టుకుని అడ్డుపడుతున్నారు. పనుల్లో ఎక్కడా కూడా అవినీతికి చోటుచేసుకోలేదు. దాతలు అందించిన ప్రతీ రూపాయి కూడా ఆలయ నిర్మాణానికే ఖర్చు చేశాం. కొందరూ స్వార్థం కోసం తప్పుడు ఫిర్యాదులు చేశారు. – మల్లెంపాటి శ్రీనివాసరావు, మాజీ చైర్మన్

త్వరలో పనులు ప్రారంభం..

ఫిర్యాదుల కారణంగానే కోటమైసమ్మతల్లి పునర్నిర్మాణ పనులు ఆగిపోయినవి. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు త్వరలో నిర్మాణ పనులు ప్రారంభిస్తాం.

– నల్లమోతు శేషయ్య, ఆలయ కార్య నిర్వాహణాధికారి